రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

పసుపు బోర్డు చైర్మన్‌ను కలిసిన శ్రీవర్ధన్ రెడ్డి

పసుపు బోర్డు చైర్మన్‌ను సన్మానిస్తున్న శ్రీవర్ధన్ రెడ్డి

షాద్‌నగర్, ప్రభాతవార్త, (మార్చి 15) : నిజామాబాద్ ప్రజల దశాబ్దాల కల పసుపు బోర్డును బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోదీ ఏర్పాటు చేయడం జరిగిందని, బోర్డు మొదటి చైర్మన్‌గా నియమించిన పల్లె గంగారెడ్డిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్‌నగర్ సీనియర్ బీజేపీ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజల పక్షాన నిలబడుతుందని, పసుపు బోర్డు విజయం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నాయకత్వం, స్థానిక పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ కృషి ఉందని తెలిపారు. ఆయనతో పాటు బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్, కులకర్ణి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి15, ప్రభాతవార్త: వినియోగదారుల హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. శనివారం ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల హక్కులు, స్థిరమైన జీవన విధానానికి న్యాయమైన పరివర్తన, మార్పు అనే అంశంపై వివిధ శాఖల అధికారులు, వినియోగదారులతో కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ, ప్రజలకు వినియోగదారుల హక్కుల చట్టాలపై అవగాహన కల్పిస్తూ, మోసాలకు గురికాకుండా చైతన్యపరచవలసిన అవసరం ఉందన్నారు. వినియోగదారులు మోసాలకు గురి అయినట్లయితే ఎక్కడ ఫిర్యాదు చేయాలనే విషయం కూడా స్పష్టంగా తెలియజేయవలసిన అవసరం అధికారులపై ఉందని ఆయన అన్నారు. తూనికలు, కొలతల విభాగం అధికారులు విధిగా దుకాణాల ు తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డిసిఎస్ఓ మోహన్ బాబు, డిఎల్ఎంఓ రియాజ్, కలెక్టరేట్ ఏఓ ఫరీనా ఖాతున్ పాల్గొన్నారు.

హకీంపేట రైతులకు నష్టపరిహార చెక్కులు అందజేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



రైతులకు నష్ట పరిహారం చెక్కులను అందజేస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 15, ప్రభాతవార్త: శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేట కు సంబంధించిన రైతులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి నష్ట పరిహార చెక్కుల ు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అందజేశారు. దుద్యాల మండలం, హకీంపేటలో సర్వే నెంబర్ 252 లో 31 మంది రైతులు 55.35 ఎకరాల భూమిని బహుళార్థసాధక పారిశ్రామిక పార్కుకు భూముల ు కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కుకు భూముల ు కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద చెక్కుల ు అందజేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

వాహనాల వేలం పాట

-జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి

వికారాబాద్,మార్చి 15, ప్రభాతవార్త: జిల్లాలోని ఆయా పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో గుర్తు తెలియని 148 వాహనాల వేలం పాట నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో గుర్తు తెలియని 148 వాహనాల ు సేకరించి వికారాబాద్‌లోని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో భద్రపరచడం జరిగిందని పేర్కొన్నారు. పోలీస్ చట్టం 1861లోని సెక్షన్ 26 ప్రకారం ఈ వాహనాల ు బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని నిర్ణయించావని తెలిపారు. ఈ వాహనాలలో ఏదైనా వాహనంపై ఎవరికైనా అభ్యంతరం, యాజమాన్య హక్కులు లేదా ఆసక్తి ఉంటే, వారు జిల్లా ఎస్పీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వారం లోపు వాహనాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చని, అలా చేయని పక్షంలో, ఈ వాహనాల ు జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం లో 26 న బహిరంగ వేలం వేయనున్నట్లు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు. మరింత సమాచారం కోసం, వాహనాల వేలం కమిటీ ఛైర్మన్, జిల్లా అదనపు ఎస్పీ టి.వి.హ నుమంత్ రావు సెల్ నంబర్ 8712670012 కు సంప్రదించాలని సూచించారు. ఇట్టి వాహనాల వివరాల ు జిల్లా పోలీస్ సోషల్ మీడియాలో కూడా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

హెచ్ఎంఆర్ పరిధిలోకి మండల గ్రామాలు

నవాబుపేట మార్చి 15,ప్రభాతవార్త : మహానగరం హైద్రాబాద్ పరిధిని పెంచనున్న తరుణంలో మండలంలోని పలు గ్రామాలు హైద్రాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్ (హెచ్ఎంఆర్) పరిధిలోకి రానున్నాయని ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో మండలానికి చెందిన మాదిరెడ్డిపల్లి. నవాబుపేట. పులుమామిడి, అక్నాపూర్, చించల్‌పేట, గుబ్బడిఫత్తేపూర్. గంగ్యాడ, పూలపల్లి, నారేగూడ, తదితర గ్రామాలు మహానగరం పరిధిలోకి రానున్నాయి. దీంతో ఈ గ్రామాల దశ మారనుంది. ఎనలేని అభివృద్ధికి నోచుకోనున్నాయి. 7.257 చదరపు కిలో మీటర్ల వరకు ఉన్న హెచ్ఎండిఏ పరిధిని 10.472.723 చదరపు కిలో మీటర్లకు విస్తరించన్నున్న నేపథ్యంలో మండలంలోని ఆయా గ్రామాలను హెచ్ఎండిఏ పరిధిలోకి చేర్చారు. ట్రిపుల్ఆర్ దక్షిణ భాగం సహితం మండల పరిధిలోని ఆయా గ్రామాల రెవెన్యూ పరిధినుండి నిర్మాణం జరగనున్నదని అందుకు సంబంధించిన అలైన్‌మెంట్ నమూన ఒకటి విడుదలైయింది. సంబంధిత అధికారులు నిర్మాణం జరగనున్న భూముల నుండి మార్కింగ్ కూడా చేశారు. వ శంకర్‌పల్లి సరిహద్దు గ్రామం యెల్లకొండ, తదితర గ్రామాల రెవెన్యూ పరిధి భూముల ఎకరం ధర కోట్లల్లో పలకడంతో పట్టా భూములు ఉన్న రైతులు అవసరాలకు కొంత భూమిని విక్రయించుకుంటున్నారు. ఎకరం భూమి ఉన్న రైతు ఈ గ్రామాల్లో కోటీశ్వరులని భావిస్తున్నారు. ప్రస్తుతం హెచ్ఎంఆర్ పరిధిలోకి వచ్చే గ్రామాలు కూడా శంకర్‌పల్లి మండలం సరిహద్దు గ్రామాలే కావడంతో ఈ గ్రామాల దశ మారనుందని పరిశీలకులు భావిస్తున్నారు. ట్రిపుల్ఆర్ దక్షిణ భాగం నిర్మాణంపై ఇటీవల కేంద్రమంత్రి గడ్గరీ మంత్రి కోమటిరెడ్డి కలిసి చర్చించారని రెండు నెలల్లో రోడ్డుకు సంబంధించిన అన్ని అనుమతులు ఇవ్వన్నుట్లు హామి ఇచ్చారని ఈ నేపథ్యంలో దక్షిణ భాగం నిర్మాణం పట్టాలెక్కనున్నదని మండలానికి మహార్ధశ పట్టనుందని పరిశీలకులు భావిస్తున్నారు.

ఎమ్మెల్యే శంకర్‌కు సిఎం శుభాకాంక్షలు

షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 15: బడుగు,బలహీనవర్గాలనేత,రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, కొండాసురేఖ, రాజగోపాల్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు శ్రీహరి, కోమటిరెడ్డిరాజగోపాల్ రెడ్డి,రాంమోహ్మన్ రెడ్డి, తదితరులు ఎమ్మెల్యేశంకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆత్మీయంగా సన్మానించారు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పలువురు పుష్పగుచ్చాలు, శాలువాలతో సన్మానించారు. బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతిగా అనేక సేవలు అందిస్తూ కాంగ్రెస్ పార్టీకి కీలకంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే శంకర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, మంచి రాజకీయ అభివృద్ధి సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్, సహచర ఎమ్మెల్యే, మంత్రులు అందరికీ పేరుపేరున ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపట్ల ఎంతో ఆత్మీయత అభిమానం చాటుకున్న ప్రతి ఒక్కరికి ఋణపడి ఉంటానని ఎమ్మెల్యే శంకర్ మీడియాతో అన్నారు.

సర్పంచ్ ఎన్నికల జాప్యంతో కుంటుపడినపాలన

- గ్రామాల అభివృద్ధికి బ్రేక్ - ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి
- సర్పంచ్ ఎన్నికలపై ఇంకెన్నాళ్ళు మౌనం..
- సర్పంచ్ ఎన్నికల జాప్యంతో గ్రామాలలో పాలన అస్తవ్యస్తం
- ఇంకెన్నాళ్ళు కాలయాపన చేస్తారంటూ ప్రజలు ఆగ్రహం
- ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిరంగారెడ్డి

గ్రామపంచాయితీ

రంగారెడ్డి అర్బన్,మార్చి15,ప్రభాతవార్త: తెలంగాణలో సర్పంచ్ ఎన్నికల జాప్యం కారణంగా గ్రామాల్లో పాలన పూర్తిగా కుంటుపడింది. గత సంవత్సరం స్థానిక సంస్థల పదవీకాలం ముగిసినప్పటికీ, ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోంది. పాలనలో శూన్యత ఏర్పడటంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఫలితంగా గ్రామాల్లో మౌలిక వసతుల సమస్యలు తీవ్రరూపం దాల్చాయి. అధికార పాలనకు గండిపాటుసర్పంచ్‌లు పదవీ విరమణ చేయడంతో గ్రామాల పరిపాలనపై అధికార శూన్యత నెలకొంది. గ్రామ పంచాయతీల నిర్వహణ ప్రభుత్వ అధికారులపై భారం పడటంతో, ప్రజలు తమ సమస్యలపై ఎవరి సహాయాన్ని ఆశ్రయించాలో తెలియని స్థితి నెలకొంది. చిన్న సమస్యల పరిష్కారం కోసం ప్రజలు రెవెన్యూ అధికారులు,ఎమ్మెల్యేలను సంప్రదించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

గ్రామాల్లో అభివృద్ధి పనులకు బ్రేక్...

సర్పంచ్ ఎన్నికల జాప్యం వల్ల గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయి. రోడ్లు, పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు వంటి మౌలిక వసతుల కల్పన పూర్తిగా ఆగిపోయింది. నిధులకేటాయింపు జరగకపోవడం, ఆమోదిత ప్రణాళికలు నిలిచిపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు.

గ్రామస్థుల్లో పెరుగుతున్న అసంతృప్తి...

సర్పంచ్‌లేకుండా గ్రామ పంచాయతీని నడిపించడంలో ప్రభుత్వ విధానం పై గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి సంబంధిత అధికారుల వద్దకు వెళ్లినప్పటికీ, సత్వర స్పందన లేకపోవడం, సమస్యలు పరిష్కారమవకుండా ఉండటం ప్రజలను నిరాశకు గురిచేస్తోంది.

సర్పంచ్ ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం జాప్యం ఎందుకు?

సర్పంచ్ పదవీకాలం ముగిసినప్పటి నుంచి ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై స్పష్టత ఇవ్వకుండా కాలయాపన చేస్తోంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి హైకోర్టు పలు మార్గదర్శకాలు ఇచ్చినప్పటికీ, ప్రభుత్వం ఇప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఈ జాప్యం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీకి అనుకూలంగా మారే పరిస్థితులు వచ్చే వరకు ఎన్నికలను ఆలస్యం చేస్తున్నట్లు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

ప్రతిపక్షాల విమర్శలు...

సర్పంచ్ఎన్నికలజాప్యంపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నాయి. ప్రజాపాలనలో స్థిరత్వం లేకుండా గ్రామాల్లో సంక్షోభం నెలకొన్నప్పటికీ, ప్రభుత్వం ఎన్నికల నిర్వహణను కావాలనే ఆలస్యం చేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రజాస్వామిక వ్యవస్థపై ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని, వెంటనే ఎన్నికల నిర్వహణపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

పరిష్కారం ఎప్పుడు?..

ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికల నిర్వహణపై తగిన చర్యలు తీసుకోకపోతే గ్రామాల్లో పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉంది. గ్రామాల అభివృద్ధిని పునరుద్ధరించేందుకు, ప్రజాస్వామ్య బలోపేతానికి సర్పంచ్ ఎన్నికలు అత్యవసరమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి, గ్రామ పాలనను పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది. లేకపోతే ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి, అసమ్మతి భవిష్యత్తులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

అక్రమంగా మట్టిని తరలిస్తున్న లారీనిపట్టుకున్న రెవెన్యూ అధికారులు

లింగాపూర్ తండ నుంచి అర్ధరాత్రి మట్టి మాఫియా కొనసాగిస్తున్న వైనం లారీ యజమానికి జరిమానా విధింపు

శామీర్‌పేట, మార్చి 15, ప్రభాతవార్త: ఎలాంటి అనుమతులు లేకుండ మట్టిని అక్రమంగ లారీల్లో కొందరు మాఫియా తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న మూడుచింతలపల్లి మండల రెవెన్యూ అధికారులు స్పందించి దాడులు చేసి లారీని పట్టుకున్నారు. మూడుచింతలపల్లి మండలంలోని లింగాపూర్‌తండ నుంచి లారీలో అక్రమంగ మట్టిని తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న మండల రెవెన్యూ అధికారులు నిఘా పెట్టి టిప్పర్ లారీని పట్టుకున్నారు. మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రజనీకాంత్ తెలిపిప వివరాల ప్రకారం మూడుచింతలపల్లి మండలంలోని లింగాపూర్‌తండ గ్రామం నుంచి అర్ధరాత్రి సమయంలో లారీల్లో మట్టిని అక్రమంగ తరలిస్తున్నట్లు సమాచారం అందటంతో నిఘా పెట్టి పట్టుకోవటం జరిగిందన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం జరుగుతుందని పలువురు పేర్కొంటూ ఉండటంతో, అయితే ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు ఆర్ఐ రజనీకాంత్ తమ సిబ్బందితో కలిసి వెళ్లి టిప్పర్ లారీని పట్టుకుని మండల తహసీల్దార్ కార్యాలయంకు తరలించారు. అక్రమంగ మట్టిని లారీల్లో తరలిస్తున్నందున యజమానికి 15వేల రూపాయల జరిమానా విధించినట్లు మండల తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. ఏ గ్రామంలోనైనా, ఎక్కడైనా అనుమతులు లేకుండ అక్రమంగా మట్టిని తరలిస్తే జరిమానాలు, కేసులు కఠిన చర్యలు ఉంటాయని తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి హెచ్చరించారు.

ఫోటోవార్త..15ఎస్‌హెచ్‌పిటి4.లింగాపూర్ తండ నుంచి అక్రమంగ మట్టిని లారీలో తరలిస్తుండగ పట్టుకున్న ఎంసిపల్లి మండల రెవెన్యూ అధికారుల దృశ్యం

విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీయటానికి పోటీలు అవసరం

జిల్లా రీజనల్ ట్రాన్స్‌ఫోర్టు అథారిటీ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి

శామీర్‌పేట, మార్చి 15, ప్రభాతవార్త విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయటానికిపోటీలు అవసరమని, ఉపకరిస్తాయని మేడ్చల్ జిల్లా రీజనల్ ట్రాన్స్‌ఫోర్టు అథారిటీ (ఆర్‌టిఎ) మెంబర్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి అన్నారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్ ప్రాథమిక పాఠశాలలో కాంప్లెక్స్ క్లస్టర్ స్థాయిలో జరిగిన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆయన బహుమతులను అందజేశారు. అదే విధంగ ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం కూడ నిర్వహించారు. ఈ సందర్భంగ జిల్లా ఆర్టీఏ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను, నైపుణ్యాన్ని వెలికి తీయటానికి పలు రకాల పోటీలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాప్రగతికి చదువులో, క్రీడల్లోనూ, పోటీలు విద్యార్థులకు అవసరమన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడ విద్యార్థుల భవిషత్‌కు లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగేలా మార్గదర్శకాన్ని చూపాలన్నారు. విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని జైపాల్‌రెడ్డి అభి నందించారు. ఆయనతో పాటు పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు కల్యాణి, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కట్ట మీనాకుమారి, రామాలయం మాజీ ధర్మకర్తలు పట్నం నర్సింహ్మారెడ్డి, ఉపాధ్యాయులు రవీంద్రాచారి, శివలక్ష్మి, లలిత, రాఖి, మమత, పలువురు పేరెంట్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

దేవరయాంజాల్‌లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బహుమతులను అందజేసి, ఉపాధ్యాయులను సన్మానించిన జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి,పాల్గొన్న తదితరుల దృశ్యం

ఎండుతున్న వరిపంటలు : నీళ్లు వదిలి రైతులను ఆదుకోవాలి

అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన నాయకులు

పెద్దేముల్, మార్చి 15, ప్రభాతవార్త: భగభగ మంటున్న ఎండలకు భూగర్భజలాలు పడిపవడంతో బోరుబావులలో నీరు తగ్గడమే కాకుండా చెరువులు ఎండిపోతున్నాయి.

ఫలితంగా పంటలు ఎండుముఖం పట్టడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టు మిట్లాడుతున్నారు. పెద్దేముల్ మండలంలోనిరెగొండి, కొండాపూర్‌గ్రామాలలో సాగు చేసిన వరిపంటలకు చెరువులలో నీరులేక నీరందడం లేదు. దీంతో పంటలు ఎండుముఖం పడుతున్నాయి. పంటలకు నీరందేలా చర్యలుతీసుకోవాలని శనివారం జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు సిపిఐ(ఎంఎల్) న్యూ డెమెక్రసి, తెలంగాణ జర్నలిస్టు ప్రంట్ అధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. సిపిఐ(ఎంఎల్) కార్యదర్శి మహేందర్ మాట్లాడుతూ కొండాపూర్ గ్రామ చెరువు కింద సుమారు 200 ఎకరాలలో వరి పంట సాగులో ఉందని అన్నారు.

అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

చెరువులోనీళ్ల లేకపోవడంతో ఆయకట్టు భూములు ఎండుముఖం పడుతున్నాయని అన్నారు. పంటలు ఎండిపోవడంతో వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్న రైతులు దిక్కుతోచని స్తితిలో కొటు మిట్లాడుతున్నారని అన్నారు. దీంతో స్థానిక అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించగా సానుకూలంగా స్పందించారని, అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించందుకు కృషిచేస్తానని హమి ఇచ్చారని తెలిపారు. సమస్య పరిష్కారం కాని ఎడల రెండు గ్రామాల రైతుల అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడు తామని, రైతులకు అండగా ఉంటామని అన్నారు.

ఈకార్యక్రమంలో పిఓడబ్లు రాష్ట్ర కార్యదర్శి వై.గీతా, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్, సభ్యులు జైపాల్, జయశ్రీ తెలంగాణ జర్నలిస్టు రాష్ట్ర కార్యవర్గసభ్యులు కూర యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేశాకే ఉద్యోగ నియమాకాలు చేపట్టాలి

రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ

మహేశ్వరం, మార్చి 15 ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణ అమలు చేశాకే ఉద్యోగ నియమాకాలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ డిమాండ్ చేశారు. మహేశ్వరం మండలంలోని ఎమ్మార్పీ కార్యాలయం ముందు నాల్గవ రోజు అర్ధనగ్న ప్రదర్శన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఎ.బి.సి గ్రూపులు కాకుండా ఎబిసిడిలుగా వర్గీకరించి మాదిగ, మాదిగ ఉపకులాలకు సమన్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

లేకపోతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతి గ్రామంలో మాదిగ, మాదిగ ఉపకులాల ఆగ్రహానికి గురికార తప్పదన్నారు. ప్రస్తుత మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు కేటాయించాలని డిమాండ్ చేస్తుందన్నారు.

ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే మాదిగ, మాదిగ ఉపకులాలు ఆగ్రహానికి తప్పదని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు, మండల ఇంచార్జీ రవి మాదిగ, గణేష్, నాయకులు కృష్ణ, అర్జున్, తిరుమల కృష్ణ, ఎర్ర శేఖర్, జోగు శ్రీనివాస్, సుమన్, భాస్కర్, శ్రీను, రాజు, రాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అర్ధనగ్నంగా ఎమ్మార్పీ కార్యాలయం ముందు దీక్ష చేస్తున్న మాదిగ సంఘ నాయకులు.

ప్రేమవిఫలమై మద్యానికిబానిసైన యువకుడు ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 15, ప్రభాత వార్త: ప్రేమ విఫలమై మద్యానికి బానిసైన యువకుడు ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. సంఘటన వివరాలు పోచారం ఐటీ కారిడార్ పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. పోచారం అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో నివాసం ఉండే బండారి లక్ష్మికుమారి కొడుకు బండారి సాయి ప్రసాద్ (24), వృత్తి పేయింటర్‌గా పనిచేస్తున్నాడు. ప్రేమించిన యువతి మరోకరిని పెళ్లిచేసుకోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన యువకుడు కాలక్రమేణా మద్యానికి బానిసైనాడు.

నిత్యం మద్యం సేవించిరావడం ఇంట్లో కుటుంబ సభ్యులతో గొడవపడేవాడని తెలిపారు. ఈ నెల 14 వ తేది రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన సాయి ప్రసాద్ తన తల్లితో గొడవపడ్డాడు. అనంతరం ఎవరి బెడ్‌రూంలో వారు పడుకోగా రాత్రి తొమ్మిది గంటల సమయంలో వాష్‌రూంకు లేచిన బాధితుడి తల్లి కుమారుడి గదివైపు చూడగా ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని కనిపించాడు. దీంతో స్థానికుల సహాయంతో బాధితుడ్ని చికిత్త నిమిత్తం ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా వైద్యపరీక్షలు నిర్వహించిన డ్యూటీ డాక్టర్ బాధితుడు చనిపోయినట్లు వెల్లడించారు. దీంతో మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ ఎస్సై ఎం. శివ కృష్ణ తెలిపారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం

- బండ్లగూడ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ కార్పోరేషన్‌లో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర దృశ్యం

నార్సింగి, మార్చి 15 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని 13.వ,డివిజన్‌లోని పీరంచెరువు, 14.వ,డివిజన్‌లోని హర్షహైట్స్, 15.వ,డివిజన్‌లోని శాంతినగర్ కాలనీలలో పారిశుద్యం సిబ్బందితో కలిసి మ్యాన్‌హోళ్లు, డ్రైనేజి పైప్‌లైన్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలని, ఇంటిలోని చెత్తను ఆటోలలో వేయాలని సూచించారు. ఆస్థి పన్నులు చెల్లించని ప్రజలు వెంటనే చెల్లించి, కార్పోరేషన్ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. డ్రైనేజి పైప్‌లైన్‌లను, మ్యాన్‌హోళ్లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయించి మురుగునీటి ఇబ్బందులు తలెత్తంకుండా చూస్తున్నామన్నారు. ప్రజలు సహకరిస్తేనే కార్పోరేషన్ అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. సిబ్బంది అంతా అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అక్కడక్కడ నీటి సమస్య ఉందని ప్రజలు నా దృష్టికి తీసుకు వచ్చారని, జల మండలి అధికారులతో మాట్లాడి నీటి ఇబ్బందులు రాకుండా చూస్తానని పేర్కొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హక్కుల చట్టాలపై అవగాహన కల్పించాలి

ఆస్రా వ్యవస్థాపకుడు హబీబ్ సుల్తాన్ ఆలీ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న హబీబ్ సుల్తాన్ ఆలీ

సైఫాబాద్, మార్చి 15 ప్రభాతవార్త: వినియోగదారుల హక్కుల చట్టంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృతంగా అవగాహన కల్పించాలని అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెరస్పాన్సిబిలిటి అండ్ అవేర్నస్ (ఆస్రా) విజ్ఞప్తి చేసింది. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆస్రా వ్యవస్థాపకులు, సుప్రీంకోర్టు న్యాయవాది హబీబ్ సుల్తాన్ ఆలీ, అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. తమ సంస్థ ప్రారంభమైననాటి నుంచి నేటి వరకు ఎన్నో కేసులు పరిష్కారించి, వినియోగదారులకు విశేషమైన సేవలు అందించడం జరిగిందని చెప్పారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న సవాళ్ళు, చట్టాలు అమలును మరింతగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాలకులు, వ్యాపార సంస్థలు, వినియోగదారులు కలిసి న్యాయమైన మార్కెట్ వాతావరణాన్ని నిర్ధారించాల్సిన బాధ్యత ఉందని ఆయన గుర్తు చేశారు. వినియోగదారులకు వారి హక్కులపై అవగాహన కల్పించేందుకు వర్కషాప్‌లు, ప్రచారాలు నిర్వహించాలని, ఫిర్యాదుల పరిష్కార విధానం, వినియోగదారులకు కోర్టుల్లో వేగంగా వివాదాల పరిష్కారానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేష్‌గుప్తా, జాతీయ లీగల్ కో-ఆర్డినేటర్, అడ్వకేట్ హరికుమార్, శివకుమార్, వైస్-ప్రెసిడెంట్ శ్రీధన్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరేష్, పిఆర్‌ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నేతలు

కంటోన్మెంట్, మార్చి 15 ప్రభాతవార్తః
సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణకు చట్టం తీసుకువస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు ఎస్సీ వర్గీకరణ ప్రకారమే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇటిక శ్రీకిషన్ మాదిగ మాదిగ డిమాండ్ చేశారు.కంటోన్మెంట్ బోయినపల్లి మార్కెట్ సెంటర్లో, అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో నిరసన ధర్నాను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించడంతో పాటు త్వరగా అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మంద మధుకర్, అజిత్ కళ్యాణ్, మధు, బాబెందర్, జగదీష్, రాజు, విష్ణు, శీను, బాలు తదితరులు పాల్గొన్నారు.

అద్భుతంగా సాగిన శాస్త్రీయ నృత్య సంగమ కేళి

కళాకారులను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త: భారతీయ శాస్త్రీయ నృత్య ప్రక్రియలకు శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ వేదిక ఇనది. ప్రముఖ నాట్య శిక్షణా సంస్థ కథక్ కళా క్షేత్ర అధినేత పండిట్ అంజుబాబు నిర్వహణ లో కళా పోషకుడు సారిపల్లి కొండలరావు సహకారం తో నృత్యాంజలి పేరిట భారతీయ శాస్త్రీయ నృత్య మహోత్సవం జరిగింది. మృణాళిని శిష్య బృందం ముందుగా 'కొలువై వున్నాడే దేవ దేవుడు' అంశాన్ని కన్నుల పండుగగా నర్తించి 'తిల్లాన'ను శాస్త్ర బద్ధం గా ప్రదర్శించారు. మాస్టర్ సాయి వేదాంత పేరిణి నాట్య అంశం లో 'త్రి లింగ తత్వాన్ని తాండవం'తో ప్రేక్షకులకు ఉత్తేజం కలిగించారు. కథక్ అంజి బాబు శిష్యురాలు కైవల్య కథక్ ప్రక్రియలో 'లాస్య నర్తనం' తో ఆకట్టుకుంది. ప్రియంకా మిశ్రా శిష్యురాలు రమ్య ఒడిస్సీ నాట్యం తో ప్రశంస పొందారు. చివరగా గౌతమి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ప్రశంసనీయం. గురురాజ్ శిష్యుడు మేధన్ష్ రాము శిష్యుడు మోక్షుత్ డ్రమ్స్ విన్యాసం తో అలరించారు.అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న యువ కళా వాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీ నారాయణ, కళ పత్రిక సంపాదకుడు మహ్మద్ రఫీ, కళా విపంచి సంస్థ అధ్యక్షులు నరసింహా రావు, నాట్య గురువు నిర్మల ప్రభాకర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని నాట్య ప్రక్రియలతో వొక వేదిక పై కథక్ అంజి బాబు తెచ్చారని ప్రశంసించారు. సంస్థ స్థాపకుడు అంజి బాబు మాట్లాడుతూ పలువురు కళా కారులకు వేదిక కల్పించటం కోసం ప్రతి నెలా నృత్యాంజలి నిర్వ హిస్తున్నమని తెలిపారు.

ఉత్తరాది రాజకీయ మాఫియాను అడ్డుకోవాలి

-డిబిపి అధ్యక్షుడు వడ్లమూరి హెచ్చరిక

సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

సైఫాబాద్, మార్చి 15 ప్రభాతవార్త: ఉత్తరాది రాజకీయ మాఫియా ఆధిపత్యాన్ని అడ్డుకొకపోతే దక్షిణాది రాష్ట్రాలకు బానిసత్వం తప్పదని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ చెప్పారు. దక్షిణాది ద్రావిడ ఉద్యమానికి ప్రధాన కేంద్రంగా ఉన్న తమిళనాడు ప్రజలను అనాగరికులు అంటూ పార్లమెంట్‌లో తమిళ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన కే ంద్ర మంత్రి వీరేంద్ర ప్రధాన్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం నాడిక్కడ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందీ భాషాను బలవంతంగా దక్షిణాది రాష్ట్రాలపై రుద్దే ప్రయత్నాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి రాష్ట్రానికి మాతృభాషా ఉంటుందని, దాని తర్వాతనే అంతర్జాతీయ స్థాయిలో ఇంగ్లీషు రెండో భాషగా చలామణిగా ఉందన్నారు. ఉత్తరాది రాజకీయాధిపత్యం వారి భాష హిందీని బలవంతంగా రుద్దడం వల్ల 25 ప్రాంతీయ భాషలు ఉనికి కోల్పోయారన్నారు. దేశానికి జాతీయ అదాయంలో దక్షిణాది రాష్ట్రాల నుంచి 50 శాతం వరకు కేంద్రానికి అదాయం వస్తున్నదని, కాని దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం 5 శాతం నిధులు కూడా కేటాయించడం లేదని, ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి అమిషా నేతృత్వంలోని ఎన్డీఎ ప్రభుత ం నిధులు కేటాయించకుండా తీవ్ర వివక్ష చూపుతున్నదని ఆయన ఆరోపించారు. ఆర్ఎస్ఎస్, బిజెపి కాషాయి మాఫియా ఉత్తరాధి ఆదిపత్యాన్ని, వారి దోపిడీని ప్రశ్నిస్తున్నందుకే తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌పై అవమానకర వ్యాఖ్యలు ఎన్డీఎకు రాజకీయ బ్రోకర్లుగా ఉన్న తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు టిడిపి, జనసేన పార్టీలు, తెలంగాణలోని బిజెపి ఓబిసి జాతీయ అధ్యక్షుడు డా.కె.లక్ష్మణ్ తదితరులు తమిళ ప్రజల ఆత్మ గౌరవానికి, వారి మాతృభాషకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని చెప్పారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ప్రకటించిన విధంగా దక్షిణాది రాష్ట్రాలకు హైదరాబాద్ కేంద్రంగా దేశానికి రెండో రాజధానిగా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సిఎం మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

-అన్ని ఉద్యోగాల్లో మాదిగలకు న్యాయం చేయాలి

-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, గజ్జెల రాజశేఖర్ మాదిగ

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు అసెంబ్లీ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండకుండా ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేయడం దారుణమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని అంబేద్కర్ విగ్రహం నుంచి సుందరయ్య పార్కు వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గజ్జల రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన సభలో గోవింద్ నరేశ్ మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంతో పాటు అన్ని ఉద్యోగాల్లో మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఆగస్టు 1 న ఇచ్చిన తీర్పును స్వాగతించిన సిఎం ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింప చేస్తామని అసెంబ్లీలో హామీనిచ్చి ఆ హామీని అమల్లోకి తీసుకురాకుండా టీచర్ ఉద్యోగాలను భర్తీ చేసి మాదిగలకు అన్యాయం చేయడం జరిగిందని, ఇప్పుడు ఒకవైపు 17వ తేదీన అసెంబ్లీలో చట్టం చేస్తామని చెబుతూనే మరోవైపు వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగ పరీక్షల ఫలితాలు విడుదల చేస్తూ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నాడని అన్నారు. ఎస్సీ రిజర్వ్‌డ్ ఉద్యోగాలన్నీ మాల సామాజిక వర్గానికి దోచిపెట్టడానికే రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని, ఇప్పటికే ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోయిన మాదిగలకు మరొకసారి గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగాల్లో అన్యాయం చేయాలని చూడడం అనేది దుర్మార్గమైన చర్య అని అన్నారు. వెంటనే రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట కట్టుబడి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఆ చట్టాన్ని వెంటనే అమలులో తీసుకురావాలని, వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ అవకాశాలన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణను అమల్లోకి తీసుకువచ్చేంత వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హైదారాబాద్ జిల్లా ఇంచార్జ్. బొర్రా భిక్షపతి మాదిగ, ఎంఎస్‌పి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టివి నరసింహ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి. డప్పు మల్లికార్జున్ మాదిగ, సీనియర్ నేతలు గండి కృష్ణ మాదిగ, చిలక ఎల్లయ్య మాదిగ, రాంనగర్ డివిజన్ అధ్యక్షులు. ముచ్చనపల్లి రాములు మాదిగ, తొట్ల గోపి మాదిగ, కుమ్మరి శ్రీనివాస్ మాదిగ, అమ్మగూడెం దశరథ్ మాదిగ, ఇల్లెందుల ఎల్లయ్య మాదిగ,రేపుల వివేక్ మాదిగ, ఎ.సాయిలు మాదిగ, లక్ష్యం గళ్ళ నరసింహారావు మాదిగ, బండారి యాదగిరి మాదిగ, గంగాధరి మహేష్ కుమార్ మాదిగ, పాపిడి రాజు మాదిగ, సంతోష్ కుమార్ మాదిగ, మేకల రాజు మాదిగ, దేశ్ పాండే నాగరాజు మాదిగ, రమేష్ మాదిగ, నంది జీవన్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్ కస్టడీలో మృతి చెందిన సంపత్ కుటుంబానికి న్యాయం చేయాలి

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త: సినిమా నటుడికి, రాజకీయ నాయకులకు ఒక న్యాయం, సాదారణ బిసి ఎ వడ్డెర కులానికి చెందిన యువకుడికి ఒక న్యాయమా అని బహుజన లెఫ్ట్ పార్టీ బిఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ ప్రశ్నించారు. శనివారం బిఎల్‌పి రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో దండి వెంకట్ ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా అంతర్గాం గ్రామానికి చెందిన అలకుంట సంపత్ జగిత్యాల, నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసుల కస్టడీలో మృతికి కారణమైన పోలీసులపై హత్యా నేరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం గ్రామానికి చెందిన అలకుంట సంపత్ గల్ఫ్ దేశాలకు మ్యాన్ పవర్ సప్లై లైసెన్స్ తో కొంత మంది వ్యక్తులకు గల్ఫ్ దేశాలకు పంపారని వారికి గల్ఫ్ లో సరైన ఉపాధి అవకాశాలు కల్పించలేదని సంపత్ పై నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులకు పిర్యాదు చేస్తే సంపత్ ను అరెస్టు చేసి రిమాండ్ చేసిన పోలీసులు మళ్లీ కోర్టు ద్వారా కస్టడీకి తిసుకోని తీవ్రంగా మానసిక, భౌతికంగా హింసించడం వల్లే సంపత్ మృతి చెందారని బంధువులు చెస్తున్న ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత పోలీస్ అధికారులను డిస్మిస్ చేసి హత్య నేరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు. పోలీసులు సంపత్ ను కస్టడీకి అడిగినప్పుడుసంపత్ కుటుంబ సభ్యులకు గాని ఆయన న్యాయవాదిగాని ఎందుకు సమాచారం ఇవ్వాలనేదని దండి వెంకట్ ప్రశ్నించారు. చట్టాన్ని ధిక్కరించిన నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులపై హత్య నేరం కింద కేసు నమోదు చేసి, సంపత్ కుటుంబ సభ్యులకు యాభై లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ,ఎస్టీ ఎమెల్యేలు నిధుల ఖర్చు పై అసెంబ్లీలో చర్చించాలి

-గద్దర్ పౌండెషన్ వ్యవస్థాపక కార్యదర్శి సూర్య కిరణ్

ప్రసంగిస్తున్న గద్దర్ పౌండెషన్ వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి సూర్య కిరణ్

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:
ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద ఎస్సీ ఎస్టీ ల సంక్షేమం కొసం కేటాయించిన నిధుల ఖర్చుల పై ఎస్సీ ఎస్టీ శాసన సభ్యులు అసెంబ్లీలో చర్చించాలని గద్దర్ పౌండెషన్ వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి సూర్యకిరణ్ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అధ్యక్షతన ఎస్సీ, ఎస్టి ప్రత్యేక అభివృద్ధి నిధుల పై శ్వేత పత్రం ప్రకటించాలని రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గద్దర్ పౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి సూర్యకిరణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ఇచ్చిన ఎన్నికల హామి లను అమలు చేయకపొవడం రాజ్యాంగ వ్యతిరేక చర్య అన్నారు. బడ్జెట్ ను విద్య,వైద్య రంగాలకు చెవేళ్ళ డిక్లరేషన్ ను అమలు చేయాలన్నారు.డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆభయ హస్తం పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ ను విడుదల చేయాలన్నారు. ఎస్సీ ,ఎస్టి ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టం కింద కేటాయించిన నిధుల ఖర్చు పై శ్వేత పత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ ఎస్ డిఎఫ్ చట్టం ప్రకారం 2011 జనాభా లెక్కల ప్రకారం నిధుల కేటాయిస్తున్నప్పటికి ఖర్చు అంతంతా మాత్రమెనన్నారు. పీపుల్స్ మానిటరింగ్ కన్వీనర్ ఎస్.శివలింగం మాట్లాడుతూ నిధుల ఖర్చు కాకపొవడంతో ఎస్సీ ఎస్టీ ల అభివృద్ధి పై నీలి నీడలు కమ్ముకున్నాయన్నారు..సంక్షేమ హస్టళ్ళ కు స్వంతభవనాలు లేవన్నారు. ప్రవేట్ భవనాలలో కనీస వసతులు కరువై కొనసాగుతున్నాయన్నారు. గురుకులాలకు సైతం స్వంత భవనాలు లేవన్నారు. అంబేద్కర్ విద్యానిధి ,. విద్యార్థులకు స్కాలర్ షిప్ లు,పిజు రియంబర్స్ మెంటు అందడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు లేవుఅంబేద్కర్ ఆభయ హస్తం జాడలేదు.కల్యాణ లక్ష్మీ కనికరించడం లేదు.అట్రాసిటి బాధితులకు నష్టపరిహారం, పునరావాసం కల్పించడం లేదన్నారు. గిరిజన శక్తి వ్వవస్థాపక అధ్యక్షుడు వెంకటేష్ చౌహన్, మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్, తెలంగాణా వ్వవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్ కెవిపియస్ రాష్ట్ర నాయకులు దశరథ్, సామాజిక కార్యకర్త మామిడి నారయణ,సైంటిపిక్ స్టూడెంట్స్ యూనియన్ కార్యదర్శి డి.మోహన్,డిబిఎఫ్ నాయకులు చుంచు రాజేందర్, దాసరి ఎగొండ స్వామి,బ్యాగరి వేణు,పులి నవిన్ కుమార్, పరమేశ్వరి ,రమ,ఉమ,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

తిరుమలలో కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

అత్తాపూర్ మార్చి15,ప్రభాతవార్త :
తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దర్శించుకున్నారు.అనంతరం ఆలయ పండితులు ఎమ్మెల్యే కి వేద ఆశీర్వచనాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వెంకటేశ్వర స్వామి ఆశిస్సులు నియోజకవర్గం ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని కొరుకున్నట్లు తెలిపారు.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి

-దోషులను కఠినంగా శిక్షించాలి

-తెలంగాణ భవన నిర్మాణాల జెఎసి డిమాండ్

కార్మిక శాఖ ముఖ్యకార్యదర్శి సంజయ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని సమర్పించిన దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:
ఎస్ఎల్‌బిసి టన్నల్ ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకి కోటి రూపయాల చోప్పున పరిహారం ఇచ్చి ఆదుకోవాలి, కారకులపై చర్యలు తీసుకోవాలి,ముఖ్యమంత్రి వెంటనే కార్మిక శాఖ ని ప్రత్యేకంగా మంత్రిని కేటాయించడంతో పాటు కార్మిక శాఖ సంక్షేమ బోర్డులో కార్మిక సమస్యలు పరిష్కరించాలి రాష్ట్ర కనీస వేతనాల సలహాబోర్డు పూర్వ చైర్మన్ నారాయణ డిమూండ్ చేశారు. శనివారం అఖిల పక్ష ట్రేడ్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న నేతలంతా ప్రభుత్వం స్పందించకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఎస్ఎల్‌బిసి సంఘటన,భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి అవక తవకలపై , పెండింగ్‌లో ఉన్నా సమస్యలపై చర్చించారు. ప్రభుత్వం నిర్లక్షం కారణంగానే ఎస్ఎల్‌బిసి ఘటన జరిగిందన్నారు.భాదితులను ఆదుకుని కుటుంబానికి కోటి రూపాయిలు నస్ట పరియారం చెల్లించాలన్నారు. కార్మిక శాఖను ప్రత్యేకంగా మంత్రి కి అప్పచెప్పలని, పెండింగ్ లో ఉన్న 11 లక్షల లేబర్ కార్డులను వెంటనే రెన్యూవెల్ చేయాలని, ప్రభుత్వ సొమ్మును వృధా చేసే పతకాలు వెంటనే నిలిపివేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ కార్మిక శాఖను భ్రష్టు పట్టించారన్నారు.నేలల తరబడి క్లయిమ్స్ నిలిచిపోయాయని, కాంట్రాక్టర్లకు మేలు చేస్తున్నారన్నారు. బిఓసీ సలహా బోర్డు నియమించాలన్నారు.ఆన్‌లైన్ సేవలు పునరుద్ధరింపాలన్నారు. సమావేశనంతరం కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు.కార్యక్రమంలో సిఐటియు నాయకులు వంగూరు రాములు, కోటంరాజు,ఐఎఫ్‌టియు, బిసిడబ్ల్యు ప్రధాన కార్య దర్శి అనురాద, రవి,చంద్రమోళి,లక్ష్మణ్‌రాజ్, టియుసిఐ, హన్మేష్,ఐఎఫ్‌టియు విజయ్,కృష్ణారెడ్డి,విశ్వనాద్ పాల్గొన్నారు.

మోస్ట్ వాంటెడ్ సీరియల్ మోసగాడు అరెస్టు

-అనేక బెయిలబుల్ వారెంట్లు పెండింగ్

-ఆన్‌లైన్ మ్యాట్రిమోనియల్ స్కామ్‌ల పట్ల జాగ్రత్త వహించండి..

పంజగుట్ట, మార్చి 15 (ప్రభాతవార్త):
జూబ్లీ హిల్స్ పోలీసులు సంచలనాత్మక మోసగాడు జోగడ వంశీ కృష్ణ హర్ష చెరుకూరి (33) ను విజయమరియు ఆర్థిక మోసానికి సంబంధించిన అనేక కేసుల్లో పాల్గొన్నాడు. నిందితుడు వివాహ వెబ్‌సైట్‌లు మరియు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా అమాయక వ్యక్తులను, ముఖ్యంగా మహిళలను లక్ష్యంగా చేసుకుంటున్నాడు.జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నకిలీ గుర్తింపులు: నిందితుడు హర్ష చెరుకూరి వంటి పేర్లను ఉపయోగించి విశ్వసనీయతను స్థాపించడానికి తెలియని వ్యక్తుల చిత్రాలను ప్రదర్శించడం ద్వారా షాది.కామ్, ఇన్‌స్టాగ్రామ్ మరియు ఫేస్‌బుక్‌ల లో మోసపూరిత ప్రొఫైల్‌లను సృష్టించాడు. మ్యాట్రిమోనియల్ సోషల్ మీడియా స్కామ్‌లు: అతను ధనవంతుడైన వ్యాపారవేత్తగా, ఐటీ ప్రొఫెషనల్‌గా లేదా వివాహం కోసం చూస్తున్న ఒక ఎన్నారైగా నటిస్తూ, వివాహానికి తప్పుడు వాగ్దానాలతో మహిళలను సంప్రదిస్తాడు.ఆర్థిక అవకతవకలు: విశ్వాసం పొందిన తర్వాత, అతను బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడం, వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు మరియు వ్యాపార నష్టాలు వంటి అత్యవసర పరిస్థితులను కల్పించాడు, బాధితులను మోసగించి పెద్ద మొత్తంలో డబ్బును బదిలీ చేశాడు.బ్లాక్‌మెయిల్ దోపిడీ: బాధితులు తమ డబ్బును తిరిగి డిమాండ్ చేసిన తర్వాత, నిందితుడు నోటి ద్వారా దుర్భాషలాడడం, బ్లాక్‌మెయిల్ చేయడం మరియు బెదిరింపులకు పాల్పడ్డాడు, వ్యక్తిగత ఛాయాచిత్రాలను కలిగి ఉన్నానని పేర్కొన్నాడు, వాటిని తారుమారు చేసి ఆన్‌లైన్‌లో ప్రసారం చేస్తానని బెదిరించాడు.
5. మనీలాండరింగ్: మోసపోయిన డబ్బును బహుళ బ్యాంకు ఖాతాలు మరియు డిజిటల్ చెల్లింపు యాప్‌ల ద్వారా బదిలీ చేసి ఆన్‌లైన్ బెట్టింగ్ మరియు జూదంలో ఉపయోగించాడు. అతను గతంలో అనేక మోసం మరియు సైబర్ క్రైమ్ కేసుల్లో అరెస్టు చేయబడ్డాడు మరియు బెయిల్ పొందిన తర్వాత, వివిధ మారుపేర్లతో తన మోసపూరిత కార్యకలాపాలను తిరిగి ప్రారంభించాడు.నిందితుడు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ, విజయవాడ, ఖమ్మం మరియు ఇతర ప్రాంతాలలో 20 కి పైగా కేసులతో సంబంధం కలిగి ఉన్నాడు.

తాజా కేసు వివరాలు:
హైదరాబాద్‌కు చెందిన ఒక వైద్యుడు వివాహ బంధం పేరుతో ..10,94,827/ మోసపోయినట్లు తాజా ఫిర్యాదు చేశారు. స్కామ్ జరిగినట్లు గ్రహించిన ఆమె జూబ్లీ హిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది, దీనితో విస్తృత దర్యాప్తు జరిపి 13 032025న బెంగళూరులో నిందితుడిని అరెస్టు చేశారు. అరెస్టు సమయంలో, నేరంలో ఉపయోగించిన రెండు మొ

ట్రాఫిక్ పోలీసులు చలాన జారీ చేయడం సరైంది కాదు : ప్రతాప్

మారేడ్‌పల్లిలో కుండల వా వ్యాపారికి నోటీసుజారీ చేస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్

కంటోన్మెంట్,మార్చి 15 ప్రభాతవార్త: మారేడ్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు తనపై కక్షసాధింపు చర్యలకు పాల్పడి చలానలు జారి చేయడం సరైంది కాదని కుండల వ్యాపారి, ఫుట్‌పాత్ వ్యాపారుల సంఘం నేత కె.ప్రతాప్ తెలిపారు. శనివారం మారేడ్‌పల్లి కానిస్టేబుల్ ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ఫుట్‌పాత్‌పై కుండల వ్యాపారం చేయడం సరైంది కాదని, అందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చలాన జారీ చేస్తున్నామని ప్రతాప్‌కు సూచించారు. ఈ సందర్భంగా బాధితుడు విలేకర్లతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి వేసవి కాలంలో కుండలు అమ్ముకుంటున్నామని జీవనం కొనసాగిస్తున్నామన్నారు. కుల వృత్తిపై ఆధారపడి రూ.3 లక్షల కుండలు కొనుగోలు చేసుకొని వేసవి సీజన్‌లో విక్రయిస్తుండగా ట్రాఫిక్ పోలీసులు తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడి నోటీసులు జారీ చేశారని వ్యక్తం చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ఫుట్‌పాత్‌లపై చిరు వా వ్యాపారం చేసుకుంటున్న వారిపై పోలీసులు మానవతా దృక్పదంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

కలుషిత తాగునీటి సరఫరా నివారించండి



సెక్షన్ ఏఈని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నేతలు

సికింద్రాబాద్, మార్చి 15 ప్రభాతవార్త: జలమండలి న్యూబోయిగూడ సెక్షన్‌కు బదిలీపై వచ్చిన ఏఈ షేక్ సలీంను బన్సీలాల్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్‌రాజు ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. న్యూబోయిగూడ సెక్షన్ పరిధిలోని బస్తీలలో తాగునీటి కాలుష్యం, డ్రైనేజీ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని త్వరితగతిని పరిష్కరించాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో జలమండలి న్యూబోయిగూడ సెక్షన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్, నేతలు గజ్జల శ్రీను, సురేష్, టిల్లు, శివకుమార్, సలీం, రవి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లతో మహిళా దినోత్సవ సంబరాలు

ఆశావర్కర్లకు భహుమతులను అందజేస్తున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, మార్చి 15 ప్రభాతవార్త : నాచారం డివిజన్‌లో ఆశా వర్కర్లతో కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ మహిళా దినోత్సవ సంబరాలను నిర్వహించారు.నాచారం డివిజన్లో పనిచేస్తున్న 26 మంది ఆశా వర్కర్లతో శనివారం కార్పోరేటర్ శాంతి సాయి జన్ శేకర్ మహిళా దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేకర్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు సమాజంలోని ప్రతి ఒక్కరికి ఆరోగ్య భద్రత కల్పిస్తున్న వారని తెలిపారు.ఈ సందర్భంగా కార్పోరేటర్ ప్రతి ఒక్క ఆశ వర్కర్లను శాలువాతో సత్కరించి బహుమతులు ప్రధానం చేశారు.

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సీఈఈని కలిసిన మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మీ సుబ్బారావు

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సీఈఈకి పొల్యూషన్‌పై వినతిపత్రం అందజేస్తున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సీఈఈ

నిజాంపేట్, మార్చి 15, ప్రభాతవార్త

బాచుపల్లి పరిసర ప్రాంత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కొంతమంది మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మీ సుబ్బారావు ఆధ్వర్యంలో శనివారం సనత్ నగర్‌లో వున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సీఈఈని కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విచ్చలవిడిగా విడుదల చేస్తున్న రాశాయనిక వ్యర్థల విషయంలో ఫ్యాక్టరీలపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాలుష్యం కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు స్వచ్ఛమైన గాలి పీల్చడం కష్టతరంగా మారుతుందన్నారు. విషవాయువుల విడుదలతో రాత్రిపూట స్థానిక ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారని తెలిపారు. అనంతరం సీఈఈ రఘు సానుకూలంగా స్పందిస్తూ బాచుపల్లిలో ధర్నా, రాస్తారోకో తరువాత బోర్డులో జరిగిన పరిణామాలను చెప్పుకొచ్చారు. అందులో ముఖ్యంగా వారు ప్రతిరోజు వివిధ ఫ్యాక్టరీలు తనిఖీ చేస్తున్నామని ట్రీట్మెంట్ ఎక్విప్మెంట్ కొన్ని మెయింటినెన్స్ లోపాలు గుర్తించామని వాటిని ఆధునికరణ చేయటానికి నోటీసులు అందజేయడం జరిగిందని తెలియజేశా రు. అలాగే విజిలెన్స్ టీం ను సాయంత్రం నాలుగు గంటల నుంచే రౌండ్స్ వేయుటకు ఆదేశించిన్నట్లు తెలిపారు. ప్రతిరోజు విజిలెన్స్ టీం కాలనీ రెసిడెన్స్ ని కలిసి కంప్లైంట్స్ తీసుకోవటం జరుగుతుందన్నారు.

మహిళా పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ

చీరలను పంపిణీ చేస్తున్న విద్యావతి జంపన ప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 15 ప్రభాతవార్తః

హోలీ వేడుకలను పురస్కరించుకొని మహిళా పారిశ్యుద్ధ కార్మికులకు మాజీ బోర్డు సభ్యురాలుజంపన విద్యావతి చీరలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా యాదవ్. కరణ్ సింగ్. శ్రీకాంత్. పవన్. బండి శ్రీనివాస్. శశి తదితరులు పాల్గొన్నారు.

బోధనా పద్ధతులలో మార్పులకు అనుగుణంగా ముందుకు సాగాలి

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త: మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనా పద్ధతులలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ముందుకు సాగాలని వక్తలు పేర్కొన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్ అంబబేదనకర్ ఇనిస్టిటీట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆవరణలో ప్రస్తుతం శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఈ డిజిటల్ యుగానికి తగిన విధంగా ఎంబీఏ విద్యార్థులు ఉద్యోగవకాశాలకు అవసరమైన ముఖ్యమైన నైపుణ్యాలను బోధించే కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మీసాల అప్పలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఉద్యోగ జీవితంలో ఎదురయ్యే సంఘర్షణాత్మక సంఘటలను తీసుకొని, వాటినుంచి చాకచక్యంగా వ్యాపార సంస్థలను బయటకు నడిపే నైపుణ్య సాధన కు ఉపయోగపడే ఒక వినూత్న మార్గాన్ని విద్యార్థులకు నేర్పించారు. కంపెనీ పై అపవాదులు, కొత్తగా చేపట్టిన వ్యాపారానికి మూలధనాన్ని సంపాదించడానికి తలెత్తే సమస్యలు, కంపెనీ ఉద్యోగులు మూకుమ్మడిగా నిష్క్రమిస్తున్న సంక్షోభం లాంటి పరిస్థితుల్లో వ్యాపార నిర్వహణాధికారులు ఎలా మాట్లాడాలో నేర్పించారు. రోల్ ప్లే ద్వారా శిక్షణ పొందారు. పాల్గొన్న విద్యార్థుల నైపుణ్యపు మెరుగు తక్షణమే స్క్రీన్ పై కనబడేటట్టు, డిజిటల్ ఏర్పాటు చేశారు. భావ వ్యక్తీకరణ, ఉద్యోగం పై భక్తి, ఉద్వేగం లేని సంభాషణలు ఎలా చెయ్యాలో నేర్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఫాకల్టీ డా ఎస్.శ్రీదేవి పర్యవేక్షించారు.

ప్రసంగిస్తున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మీసాల అప్పలయ్య

ఎలాంటి అనుమతులు లేకుండా వెలుస్తున్న విద్యాసంస్థలు..

-లక్షల్లో ఫీజులు దండుకుంటున్న ప్రీ ప్రైమరీ, ప్రైమరీ స్కూళ్లు..

నిజాంపేట్, మార్చి 15, ప్రభాతవార్త

అందరికీ ఉచిత ప్రాథమిక విద్య అందే విధంగా చూడడం ప్రభుత్వం యొక్క ప్రాథమిక విధి. 2009 విద్యా హక్కు చట్టం ప్రకారం ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్య తప్పనిసరి కానీ గవర్నమెంట్ పాఠశాలలో సరియైన మౌలిక వసతులు లేకపోవడం, టీచర్ల నియామకం జరగకపోవడం వంటి వివిధ కారణాలతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూళ్ల వైపు మొగ్గు చూపుతున్నారు. దీనినే అలుసుగా తీసుకొని ప్రవేట్ స్కూల్ యజమాన్యాలు ఎలాంటి విద్యా ప్రమాణాలు పాటించకుండా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాలలో ఫీజులను దండుకుంటూ ప్రాథమిక విద్యను ఒక వ్యాపార వస్తువుగా మార్చి వేయడం జరిగింది. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో వివిధ కాలనీలలో బండారి లేఔట్, రెడ్డి రెవెన్యూ, పాత గ్రామ పంచాయతీ, కేటీఆర్ కాలనీ ఇలా అనేక కాలనీలలో గల్లికి ఒక స్కూలు, చీకటి గదులలో పర్మిషన్ లేని బిల్డింగ్లలో ఫైర్ సేఫ్టీ ఎలాంటి అనుమతులు లేకుండా విద్యను వ్యాపార వస్తువుగా నడిపిస్తున్నారు. ఇలాంటి స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాల్సిన డీఈఓ, ఏంఈఓ అధికారులు కాసులకు కక్కుర్తి పడి చోద్యం చూస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో కార్పొరేషన్ లోని ప్రైవేట్ స్కూలు ఇస్టారీతిగా వ్యవహరిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని అనుమతులు లేని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ప్రైమరీ ఉన్నత పాఠశాలపైన వెంటనే చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్, ఫౌండర్ చైర్మన్, నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ పేర్కొన్నారు.

ముగిసిన హెబ్రోన్ చర్చి ట్రస్టు వ్యవస్థాపకుడు ఎఫ్‌సిఎస్ పీటర్ అంత్యక్రియలు

-దేశం నలుమూలల నుంచి హాజరైన క్రైస్తవులు

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:

హెబ్రోను చర్చి ట్రస్టు వ్యవస్థాపకుడు బ్రదర్ ఎఫ్సిఎస్ పీటర్ అంత్యక్రియలు శనివారం సాయంత్రం నారాయణగూడలోని క్రైస్తవుల సమాధుల తోటలో నిర్వహించారు.. అనారోగ్యకారణంతో నాలుగురోజుల క్రితం మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు సందర్శన నిమిత్తం చర్చి ప్రాంగణంలో ఉంచారు. శనివారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఆయన భౌతికకాయాన్ని గోల్కొండ హెబ్రోన్ చర్చి నుంచి నారాయణగూడ వరకు అంతిమయాత్ర కొనసాగింది. పీటర్ విశ్రాంత ఉన్నతాధికారి కావడం, హెబ్రోను చర్చి ట్రస్టును స్థాపించి వివిధ హోదాల్లో పనిచేసిన నేపథ్యంలో కడసారి చూసేందుకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులు, క్రైస్తవులు తరలివచ్చారు. అంతిమయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొన్న క్రైస్తవులు భక్తిగీతాలను ఆలపిస్తూ, బైబిల్లో లోని వ్యాఖ్యాలను సువార్తను చాటుతూ ముందుకు సాగారు. కార్యక్రమంలో పీటర్ సతీమణి రాజేశ్వరి, కుటుంబ సభ్యులు, చర్చి ప్రతినిధులు, దైవసేవకులు తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సిఎస్ పీటర్ అంతిమయాత్ర నిర్వహించిన దృశ్యం

మంచినీటి ఎద్దడి నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

-జిఎం జాన్‌షరీఫ్

వేసవిలో మంచినీటి ఎద్దడిని నివారించాలని వినతిపత్రం అందచేస్తున్న ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్

బేగంబజార్,మార్చి 15ప్రభాతవార్త:

గోషామహల్ నియోజకవర్గంలో వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి నివారణకొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలనిగోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్‌కోరారు.ఈమేరకు బొగ్గులకుంట జలమండలి కార్యాలయంలో జిఎం జాన్ షరీఫ్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు.అందుకు డిజిఎం దిలీప్,గౌలిగూడ,హిందీనగర్,బొగ్గులకుంట మేనేజర్లతో కలిసి మంచినీటి ఎద్దడి నివారణపైప్రత్యేక సమావేశం నిర్వహించి సమీక్షించారు.ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని హామి ఇచ్చినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

సమావేశంలో మాట్లాడుతున్న కార్మిక నేత

హైదరాబాద్, మార్చి 15 ప్రభాతవార్త: కేవలం శ్రమశకిపై ఆదారపడి జీవిస్తున్న మహిళలకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని సిఐటియు అంబర్‌పేట జోన్ కన్వీనర్ జి.రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సిఐటియు ఆధ్వర్యంలో వైభవ్ కాలనీలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. మహిళా దినోత్సవం అంటే ఆ ఒక్కరోజునే గౌరవించి మిగిలిన 364 రోజులు అవమానపరచడం కాదని, మహిళలను చిన్న చూపు చూడరాదని, పురుషులతోపాటు అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు. మహిళలు అభివృద్ధి చెందనప్పుడే కుటుంబాలు కూడా అభివృద్ధి చెందుతాయని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించడం నెర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు జె.కుమారస్వామి, నాయకులు కిరణ్మయి, ఆదిలక్ష్మి, మారక్క, రేణుక, సృజనా, ఇందిరా, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలు

బోరబండ సైట్1 కాలనీలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్ఐఎం సీనియర్ నాయకులు నరసింగ్‌రావు.

యూసుఫ్‌గూడ, మార్చి 15, ప్రభాతవార్త : ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని ఎమ్ఐఎమ్ సీనియర్ నాయకులు నరసింగ్‌రావు అన్నారు. శనివారం బోరబండలోని సైట్1 కాలనీలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎంతో నిష్ట నియమాలతో ఉపవాస దీక్షలు చేపడతారని పేర్కొన్నారు.

బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమించిన మహానాయకుడు కాన్షీరామ్

కాన్షిరామ్ జయంతిలో మాట్లాడుతున్న విజిఆర్

సైఫాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:

దేశంలో 85 శాతం ఉన్న బహుజనులకు రాజ్యాధికార సాధనకు తన జీవితాంతం ఉద్యమించిన గొప్ప నేత మాన్యశ్రీ కాన్షిరామ్ అని పొలిటికల్ జస్టీస్ ఫ్రంట్ చైర్మన్ వి.జి.ఆర్.నారగోని చెప్పారు. ఓబిసిలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్‌లు సాధించడానికి మండల్ కమిషన్ అమలు కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించిన మహానీయుడు కాన్షిరామ్ అని అన్నారు. శనివారం నాడిక్కడ జరిగిన కాన్షిరామ్ 91వ జయంతిలో ఆయన ప్రసంగించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక మోడల్‌గా ప్రయోగం చేసి మాయవతిని నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన గొప్ప నాయకుడు కాన్షిరామ్ అని, బహుజనుల హక్కుల కోసం ఉద్యమించిన మహానాకుడు కాన్షిరామ్ అని ఆయన కొనియాడారు. బహుజనులు కాన్షిరామ్‌ను స్ఫూర్తిగా తీసుకుని అగ్రకులాల కబంధ హస్తాల నుంచి రాష్ట్రం విముక్తి పొందడానికి బహుజనులంతా ఏకమై ఉద్యమించాలని నారగోని పిలుపునిచ్చారు. ఈ జయంతి కార్యక్రమంలో వివిధ పార్టీల సంఘాల నాయకులు కెబి శ్రీధర్, జి.ఎ.నేతాజీ, ఎంబి గోపి, నాగుల శ్రీనివాస్‌యాదవ్, జగదీష్‌యాదవ్, లక్ష్మణ్, ఎం.నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వీరంతా కాన్షిరామ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

కాన్షీరామ్‌కి భారతరత్న పురస్కారం ఇవ్వాలి

-భీమ్ ఆర్మీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తీగల శివ కుమార్

తార్నాక మార్చి 15 ప్రభాతవార్త :

భీమ్ ఆర్మీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తీగల శివకుమార్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణములో బహుజన సిదాంతకర్త కాన్సీరామ్ 91 వ జయంతి వేడుకలను ఒ.యూలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తీగల శివ కుమార్ మాట్లాడుతూ ఈ ఈ దేశం లోనీ అంటరానితనం, కులాతత్వం, పేదరిక నిర్మూలన జరగాలి అంటే రాజ్యాధికారంతోనే సాధ్యం అవుతుందని కాన్షిరాం చెప్పారని గుర్తు చేశారు. ఓటు హమారా, రాజ్ తుమ్ మారా నహి చాలేగా అనే నినాదం తో బహుజన సమాజం నీ చైతన్యపరిచి బహుజనులకి రాజ్యాధికారం రుచి చుపించిన మహనీయుడు కాన్షిరాం అన్నారు. దేశ ప్రజల కోసం తన జీవితం నీ త్యాగం చేసిన కాన్షిరాంకు భారత రత్న పురస్కారంతో సత్కారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ రాష్ట్రము లో బహుజన రాజ్యాధికారం తీసుకురావటమే కాన్షిరాంకు అసలు అయినా నివాళి అన్నారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధిగా పాల్గొన్న బహుజన స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డా. కత్తి వీరన్న మాట్లాడుతూ రాజకీయాలను శాసించాల్సిన సంఖ్యా బలం కలిగినటువంటి ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలు లను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగజార్చినటువంటి మనువాద రాజకీయ పార్టీలపై నిప్పులు జరిగాడు. తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిజం బ్రాహ్మణిజం కలిగినటువంటి పార్టీలు కాదు పాలించాల్సింది ,బహుజన వాదం కలిగినటువంటి రాజకీయ పార్టీ అధికారం లోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర సురేందర్, సైదులు, పర్రెపటి శోభనబాబు,కొప్పులు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు తీగల శివకుమార్

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయండి

అడ్డగుట్ట, మార్చి 15 ప్రభాతవార్తః

నిర్మాణ దశలో ఉన్న అడ్డగుట్ట కమ్యూనిటీ హాల్‌ను స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ డిప్యూటీ కమిషనర్ సుభాష్ రావు ఇతర అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. గత కొన్ని నెలలుగా పలు కారణాల వల్ల ఆగిన అడ్డగుట్ట కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను అతి త్వరలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ప్రత్యేక చొరవతో పునః ప్రారంభిస్తున్నట్లు కార్పోరేటర్ తెలియజేశారు. సుమారు 1.45 కోట్ల వ్యయంతో పనుల ప్రారంభానికి ఏర్పాటను పూర్తి చేశామని ఆమె పేర్కొన్నారు. అడ్డగుట్టలో అత్యధికంగా పేద, మధ్యతరగతి ప్రజలే నివాసం ఉంటున్నందున వారు లక్షలు వెచ్చించి శుభకార్యాలు చేసుకోలేరని భావించిన పద్మారావు గౌడ్ ప్రత్యేక శ్రద్ధతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పూనుకోవడం జరిగిందని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తవడం వల్ల ఎంతోమంది పేద ప్రజలకు ప్రయోజనం జరుగుతుందని, అందులో భాగంగానే పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సహకారంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ తివారి, బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్క మధు, సత్తయ్య గౌడ్,మనోహర్, ఎల్లయ్య, మహమ్మద్ ,మోహన్, మల్లేష్, రామప్ప చారి, శంకర్, ఇస్మాయిల్, నర్సింగ్, అయోధ్య, దేవయ్య ,రామస్వామి, నరేష్, శ్రీరాం నాయక్,రాజు, గోపి, తదితరులు పాల్గొన్నారు

నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్‌ను పరిశీలిస్తున్న అధికారులు, కార్పొరేటర్

మౌలిక వసతి సదుపాయాల కల్పన, గ్రంథాలయం ఏర్పాటు

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త: కార్పొరేట్ స్కూల్స్‌కు ధీటుగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను దత్తత తీసుకుని వాటిని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ చైర్మన్ పేరి నాగేశ్వరరావు అన్నారు. సేవా దృక్పథంతో ఉన్న వారు ఈ విధంగా ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని ముందుకు సాగితే విద్యనభ్యసించే వారికి ఉజ్వలమైన భవిష్యతునత ఉంటుందన్నారు. ఇందులో భాగంగానే శనివారం నగరంలోని కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను దత్తత తీసుకుని అభివృద్ధిచేసే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. శనివారం పేరి నాగేశ్వరరావు నగరంలోని ఆయా పాఠశాలలను సందర్శించి వివిధ అంశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. గత 11 సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, కంప్యూటర్లు, మౌళిక వసతి సదుపాయాల కల్పన, గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికిగాను అవసరమైన వసతులు సమకూర్చడం జరుగుతుందని దుర్గాప్రసాద్ వివరించారు. సిఎస్ ఫండ్ ద్వారా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. లైన్స్ క్లబ్ హైదరాబాద్ శతాబ్ది, ఎన్సిఎల్ సహకారంతో, డాక్టర్ సీఎంఏ దుర్గాప్రసాద్ నేతృత్వంలో, పేరి నాగేశ్వరరావు ప్రోగ్రాం చైర్పర్సన్ గా కార్యక్రమాలను నిర్వహించారు. ఏవీఎస్ మూర్తి, బొగ్గరపు భాగ్యలక్ష్మి, పేరి విజయలక్ష్మి , అనిల్ కుమార్, కొండల్ రెడ్డి పర స్పర సహకారంతో పాటు ఈ స్కూల్లో రెండు బోర్లు వేయటానికి ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ సహకరించి సహాయం చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న పేరి నాగేశ్వరరావు

అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : కొంతం దీపిక

అన్నదానం చేసు న్న మోండా కార్పోరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్,మార్చి 15 ప్రభాతవార్త:

అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. హోళీ వేడుకలు, మహిళా దినోత్సవాలను పురసస్కరించుకొని శనివారం పద్మారావు నగర్‌లోని శ్రీహన్‌మాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రతిని ధులు మాన్విత్, శ్రీకర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రామారావునగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు

రామారావునగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో మంచినీటి ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న గనమ్స్ ప్రతినిధులు.

యూసుఫ్‌గూడ, మార్చి 15, ప్రభాతవార్త : అంతార్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రామారావునగర్ కమ్యూనిటీ హాల్ లో గనమ్స్ నారీ శక్తి మహిళా వృత్తి విద్యా విభాగం అగన్‌వాడీ కేంద్రం వారికి అవసరార్థం వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేసి శనివారం ప్రారంభించారు. గనమ్స్ గిఫ్ట్ ఏ నీడ్ అండ్ మేక్ ఏ స్మైల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదినేని కల్యాణి చౌదరి నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులు లయన్ కిరణ్ కుమార్ హాజరయ్యారు. విశేష అతిథిగా లైయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మేరడ్‌మెట్ అధ్యక్షులు లయన్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామారావునగర్ అధ్యక్షులు వెంకటయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గేయ కథా ప్రక్రియకు బాట వేసిన నారాయణ రెడ్డి

-ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:

సినీ పాటలు రాసిన వారు ఎందరో ఉన్నారు కానీ తెలుగు సారస్వతం లో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకున్న కొద్ది మంది సినీ గీత రచయితలలో సి నారాయణ రెడ్డి ప్రముఖులు అని ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం అన్నారు. గేయ కథా ప్రక్రియకు బాట వేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన సినారె సాహిత్యం విశ్వజనీనం అన్నారు. శనివారం రాత్రి చిక్కడపలల్లి శ్రీ త్యాగరాయ గానసభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషాసాంస్కృతిక శాఖ సౌజన్యంతో వంశీ ఆర్ట్ థియేటర్స్, వంశీ కల్చరల్, ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త

సిఐని కలిసిన ఎస్టీ సెల్ అధ్యక్షులు

మాడ్గుల, మార్చి 15, ప్రభాతవార్త: మాడుగుల సిఐ వేణుగోపాలరావుని మాడుగుల మండల ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ కిషన్ సింగ్ నాయక్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదివాసులు, గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సిఐని మొదటిసారి కలవడంతో శాలువులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాణావత్ మహేందర్ నాయక్, మేరావత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైటప్ సిఐని సత్కరిస్తున్న నాయకులు

ఘనంగా కాన్షిరామ్ జయంతి

తలకొండపల్లి మార్చి 15, ప్రభాతవార్త;

తలకొండపల్లిలో కాన్సిరాం జయంతి జరుపుకున్న నాయకులు

తలకొండపల్లి మండల కేంద్రంలో బహుజన సిద్ధాంతకర్త, బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్సిరాం 91వ జయంతిని శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో కాన్సిరాం చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూలే, అంబేద్కర్ జాతర వ్యవస్థాపకులు జి సుధాకర్ మాట్లాడుతూ కాన్సిరాము అంబేద్కర్ కలలను సహకారం చేశాడని, కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బహుజనులను ఏకం చేసేందుకు అనేక ఉద్యమాలు నిర్మించినట్లు ఆయన కొనియాడారు. తుదకు దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్లో బహుజన రాజ్యాన్ని సాధించి పెట్టినట్లు ఆయన చెప్పుకొచ్చారు. దళిత బహుజనలందరూ కాన్సిరాం అడుగుజాడల్లో నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు కృష్ణ, కురుమ సంఘం జిల్లా నాయకులు గోరిగ వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు కృష్ణ, బాలస్వామి, రాములు, కుమార్, సంపత్, మహేష్ సురేష్, శంకర్, జంగయ్య, ఉపేందర్ ప్రదీప,తదితరులున్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

చీపునుంతలలో సిసి రోడ్ పనులు ప్రారంభిస్తున్న నాయకులు

తలకొండపల్లి మార్చి 15, ప్రభాతవార్త; తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో శనివారం నాడు సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఎస్ డి ఎఫ్ నిధుల నుంచి మంజూరైన 15 లక్షల రూపాయల నిధులతో నిర్మించే సిసి రోడ్ పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. గ్రామ మాజీ సర్పంచ్ రఘుపతి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మహేష్లు మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారి సహకారంతో గ్రామంలో సిసి రోడ్లు మంజూరి చేయడం జరిగిందని గ్రామ ప్రజలకు సౌకర్యార్థం రోడ్ల నిర్మాణం పూర్తి చేయనున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మహేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు, వెంకటరాజు రెడ్డి, జంగయ్య వెంకట్ రెడ్డి ,శ్రీశైలం తదితరులున్నారు.

రాగి అంబలి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

కడ్తాల్ మార్చి 15, ప్రభాత వార్త : కడ్తాల బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో లయన్ జి. చెన్న కిషన్ రెడ్డి పరివేక్షణలో ప్రతి సంవత్సరం మాదిరిగానే వేసవి కాలంలో ఆరోగ్య ప్రసాదం రాగి అంబలి అన్నప్రసాదంను కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా రంజాన్ మాసం సందర్భంగా కడ్తాల పట్టణానికి చెందిన స్వర్గీయ మహమ్మద్ బాసిత్ అలి ఖైరున్నిసా బేగం మాజీ ఉపసర్పంచ్ గారి జ్ఞాపకార్థం వారి కుమారులు లయన్ జహంగీర్ అలి, ఆసిఫ్ అలీల అధ్వర్యంలో ప్రారంభమైనా అంబలి కేంద్రం రోజువారీగా కొనసాగుతుందని ప్రస్తుత వేసవికాలంలో బాటసారులకు ఈనెల 14 నుంచి 23 వరకు ప్రయాణికులకు బస్టాండ్ ఆవరణలో ఉన్నవారికి రాగిజావ పంపిణీ చేస్తున్నారు.రాగిజావా తీసుకోవడం వల్ల ఎంతో పౌష్టికాహారం లభిస్తుందని జహంగీర్ అలి అన్నారు. ఈ కార్యక్రమంలో అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుడురు భాస్కర్రెడ్డి, లయన్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు పిప్పళ్ళ వేంకటేశ్, మాజీ సర్పంచ్ వేణు గోపాల్, నాయకులు నేతి ప్రభు, లింగం, ఇమ్రాన్ బాబా, రాజేందర్, లక్ష్మయ్య, తదితర

సిప్లాన్ డ్రగ్ పరిశ్రమ యజమానికి నోటీసులు

నందిగామ మార్చి,15 ప్రభాతవార్త,నందిగామ: మండలం సిడి తండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తాటి గడ్డ తండాలో ఉన్న సిప్లాన్ డ్రగ్ పరిశ్రమ యజమానికి పంచాయతీ కార్యదర్శి రవీందర్ నాయక్ నోటీసులు జారీ చేశారు. పరిశ్రమంలో నుండి విచ్చలవిడిగా రసాయన జల కాలుష్యాన్ని, వాయు కాలుష్యాన్ని విడుదల చేయడంతో చుట్టూరా ఉన్న రైతులు, ప్రజలు ఇబ్బందులకు గురి కోవడమే కాకుండ మూగజీవాలు చనిపోతున్నాయని , ప్రజలు రోగాల బారిన పడుతున్నారని గిరిజనులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరిశ్రమ యాజమాన్యానికి ఈనెల 11, 13వ తేదీలలో రెండుసార్లు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

దౌల్తాబాద్,మార్చి 15,ప్రభాతవార్త: వికారాబాద్జిల్లా దౌల్తాబాద్ మండలం గోకఫస్లవాడ గ్రామంలోని పైనీయర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారంరోజువిద్యార్థులు ఉపాధ్యాయులై స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా ప్రత్యేకంగా తయారై పాఠశాలకు వచ్చారు.అనంతరం తోటి విద్యార్థులకు పాఠ్యంశాలను బోదించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులైన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులను అందించారు .ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులుమాట్లాడుతూవిద్యార్థులుశ్రద్ధగాచదువుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావడంతో పాటు మంచి ఉద్యోగాలు పొంది ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్గా ఎండి సోహెల్,డిప్యూటీ కలెక్టర్గా అపూర్వ,జిల్లా విద్యాదికారిగా సానియా,మండల విద్యాదికారిగా శ్రీనివాస్,ఎంఆర్ఓ వైష్ణవి, ప్రిన్సిపల్డ్రోవిద్యార్థులుఉపాధ్యాయులుగా వ్యవహారించారు. ప్రిన్సిపల్ జయరాసు, కరస్పాండెంట్ విరేశం,డైరెక్టర్ సుధాకర్, ఉపాధ్యాయులు జగధీష్ ,రాజ్కమల్,అబ్దూల్ రహెమాన్, శ్రీనివాస్, నర్సింలు, శ్వేత, మహమూద, అరుణ, యశోద, గోవిందమ్మ,స్వాతి,అనితసౌమ్య, నవ్య,మౌనిక,మాధవి, వీణ,మనీష మంజుల, నజీమ,మహాలక్ష్మి కవితలు పాల్గొన్నారు.

అభివృద్ధిపథంలో గ్రామాలు

పెద్దేముల్,మార్చి15, ప్రభాతవార్త: తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకు పోతున్నాయనికోటపల్లిమార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్రెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండలం జనగాంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.5 లక్షల నిధులతో సీసీ రొడ్డుపనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్రెడ్డిమాట్లాడుతూ ప్రజాసంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.సబ్బండ వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. సుస్థిర పాలన అందించడంమార్కెట్కమిటి మాజీ వైస్ చైర్మెన్ జితేందర్రెడ్డి, సీనియర్ నాయకులు పలేట్ విజయకుమార్, డివై నర్సిములు,యువనాయకులురుద్రారం మహిపాల్రెడ్డి, తాండూరు క్రిస్టియన్ మైనార్టీ నాయకులు కందనెల్లి కిరన్, మాజీ ఉపసర్పంచ్ శివకుమార్, నాయకులు చెక్కల శివకుమార్, నాయకులు చెక్కల అనంతయ్య, రాంరెడ్డి ,రాంచంద్రారెడ్డిలు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అడుగంటిన మర్పల్లి పంచాయతీ

కూలడానికి సిద్ధంగా ఉన్నా తాసిల్దార్ కార్యాలయం

మర్పల్లి,మార్చి15ప్రభాతవార్త: ఎందరో ఆణిముత్యాల వంటి నాయకులకు అడ్డగా మారిన మర్పల్లి గడ్డఅభివృద్ధిలో మాత్రం నాటి నుండి నేటివరకు అనాధ బిడ్డగా మారింది నగరానికి 70 కిలోమీటర్ల దూరంలోకర్ణాటక రాష్ట్ర సరిహద్దు మండలమైన మర్పల్లి మండలం నుండి అత్యున్నత స్థాయికి ఎదిగిన నాయకులఎందరో ఉన్నారు. తెలంగాణ, ఉద్యమ నాయకుడిగా, ఎమ్మెల్యేగా, కాంగ్రెస్పార్టీ పిసిసి అధ్యక్షునిగా,రాష్ట్ర ముఖ్య మంత్రిగా,పలు రాష్ట్రాలకుగవర్నర్గా,పనిచేసిన నాయకులు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మర్పల్లి మండలంలోనిసిరిపూరంలోజన్మించిఅత్యున్నత స్థాయికి ఎదిగారు. అదేవిధంగా 5సార్లుఎమ్మెల్యేగా,పలుశాఖల మంత్రిగా, పని చేసిన డాక్టర్ఎ చంద్రశెఖర్ మర్పల్లి అడ్డవాసులే.కోటమర్పల్లి ఎంపి టీసిగా, మర్పల్లి మండ ల అధ్యక్షులుగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా,ప్రస్తుతం రాష్ట్రఅసెంబ్లీ స్పీకర్గా పనిచేస్తున్న గడ్డం ప్రసాద్కుమార్ మర్పల్లి వాసులే. ఇలాఎందరికో ఇక్కడినుండి రాజకియంగా ఎదుగుదలకు అడ్డగా మారి రమర్పల్లి గడ్డ మాత్రం అభివృద్ధికి అలంత దూరంగా,సవతితల్లి ప్రేమకు నోసుకుంటుంది.నాటినుండి నేటివరకు నాయకులను తయారు చేసిన మర్పల్లి మండలం మాత్రం ఎలాంటి అభివృద్ధికి నోసుకోలేదని పలువురు అంటున్నారు.చెట్టుపేరు చెప్పుకొనికాయలు అమ్ముకున్నట్టుగా మర్పల్లి దుస్థితి మారిందని అంటున్నారు. నాడు చెన్నారెడ్డి ఆయంలో తాలుకా కేంద్రగాఏర్పడినప్పుడు ఏర్పాటు చేసిన ప్రభుత్వ భవనాలు తప్ప మరే అభివృద్ధికి నోసుకోలేదని పలువురుఅంటున్నారు.ఆభవనాలు సైతం నేడు పూరి స్థితిలవస్థకు చేరుకున్నాయి.మండలంలో సుమారు50 లక్ష్యల జనాభ25 గ్రామపంచాయతీలు ఉన్న అభివృద్ధి మాత్రం అలంతదూరంలో ఉంది. విద్య,వైద్య,రోడ్డు రవాణ,ఉపాధి అవకాశాలు పూరిగా కొరవడ్డాయి. మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపూవడంతో ఉన్నతచదులకోసం విద్యార్థులు పలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో అధ్వానంగా మారిన రోడ్లు శిథిలవస్థకు చేరిన పాఠశాల భవనాలు,నిరుద్యోగం,ఇక్కడ ప్రజలను వెంటాడుతున్న సమస్యలు అనేకం ఉన్నాయి.ఇప్పటికైన మర్పల్లి మండల అభివృద్ధికి నాయకులు అధికారులు కృషిచేయాలని,మండలంలో ఇండస్ట్రీల్, పరిశ్రమలను,ఏర్పాటు చేసి యువతకు ఉపాధిఅవకాశాలను కల్పించాలని, ప్రభుడిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు తీర్చాలని, రోడ్డు,రవాణ, వైద్యం,పలు సమస్యలు తీర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అధ్వానంగా మారిన రొడ్డు,అధ్వానంగా మారిన బస్టాండ్

ఘనంగా ధ్వజస్తంభ, విగ్రహాల ప్రతిష్టాపన

ఆలయ విగ్రహ ప్రతిష్టాపన పూజలో పాల్గొన్న దంపతులు

ఘట్కేసర్, మార్చి 15, ప్రభాతవార్త: ఘట్కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్సీనగర్ లక్ష్మీనగర్లోని శ్రీత్ర్యంబకేశ్వర సహిత శ్రీదాసాంజనేయస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ, గణపతి, నవగ్రహ సహిత చండీశ్వర ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. దైవజ్ఞులు,వేద,ఆగమ,వాస్తుజ్యోతిష, స్మార్త పండితులు చేబియ్యం శ్రీనివాసశర్మ పర్యవేక్షణలోస్మార్త పండితులు చల్లా వేణుగోపాలశర్మ ఆధ్వర్యంలో ధ్వజస్తంభ,విగ్రహాల ప్రతిష్టను చేశారు. శుక్రవారంఉదయం మండప పూజలు, అధివాసహోమాలు, అంగహోమాలు, సంప్రోక్షణం, గర్త సంస్కారములు,య ంత్ర, విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపనలు, కళాన్యాస పూర్వకప్రాణప్రతిష్టలు,అష్ట మంగళ దర్శనలు, అష్ట దిక్పాలక బలిహరణము, మహాపూర్ణాహుతి,కలశోధ్వాసనము,అవబృథము, మహా దాశీర్వచనము నిర్వహించారు. విగ్రహ దాతలు సూరగం సునీత శ్రీనివాస రావు దంపతుల ద్వారాధ్వజస్తంభం, ఇత్తడి తొడుగు,గడ్డంహర్షిత,వేణునేత దంపతులతో నవగ్రహవిగ్రహాలు, మండపం, దోమల అపర్ణ వెంకటేశ్గౌడ్ దంపతులతో చండీశ్వర విగ్రహాలను బహుకరించి ప్రతిష్టాపన చేశారు. ఈసందర్భంగా వాసవీ డాన్స్ అకాడమీ వారిచే నృత్య నీరాజనం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు.

విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

ఘట్కేసర్,మార్చి15,ప్రభాతవార్త: తెలంగాణరాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్స్ను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు చింతల అనిల్ డిమాండ్ చేశారు. ఘట్కేసర్ పట్టణంలో మాట్లాడుతూ కోఠారి కమీషన్ ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో 30శాతం నిధులు,కేంద్ర బడ్జెట్లో 10 శాతం నిధులు కేటా యించాల్సీ ఉందన్నారు .బడ్జెట్సమావేశాల్లోపెండింగ్లో ఉన్న రూ. 4,300 కోట్ల స్కాలర్షిప్స్,ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయడం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రి వర్గంలో ఇప్పటి వరకు విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం విద్యాశాఖపై సర్కార్ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈసమావేశంలో వినయ్, ప్రశాంత్, గోపి, కళ్యాణ్, మనోజ్, నందు పాల్గొన్నారు.

అభివృద్ధిని పరిశీలించిన సిఎస్డిసిబృందం

ఘట్కేసర్, మార్చి 15, ప్రభాతవార్త: ఘట్కేసర్ మున్సిపల్ అవుషాపూర్ను శనివారం సీఎస్డీసీ పిహెచ్డి విద్యార్థుల బృందం సందర్శించింది. రాజేంద్రనగర్లోని ప్రతిష్టాత్మక సంస్థ తెలంగాణ ప్రభుత్వం-ఆర్బిఐ ఆధ్వర్యంలోని సెంటర్ ఫర్ సోషల్ డవలప్మెంట్ కౌన్సిల్లో విద్య నభ్యసిస్తున్న పిహెచ్డి విద్యార్థుల బృందం తమ పరిశోధనలో భాగంగా దేశ వ్యాప్తంగా ఉత్తమ గ్రామపంచాయతీల పనితీరును తెలుసుకునేందుకు అవుషాపూర్కు వచ్చారు. . ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్రెడ్డి, మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్రెడ్డిలతో కలిసి పిహెచ్డి విద్యార్థుల బృందం గ్రామంలో కలియతిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందరి ్శంచింది. రైతులు అవలంభిస్తున్న ఆధునిక వ్యవసాయ పద్ధతులను వారు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

దళిత స్పీకర్పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదు

కొడంగల్ రూరల్, మార్చి 15(ప్రభాతవార్త): దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే జగదీశ్రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడు కే.దస్తప్ప అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీలో దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్పై ఎమ్మెల్యే జగదీశ్రెడ్డి అహంకారంతో నీవు అని అవమానపర్చడం తగదన్నారు. ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా పరిగణిస్తూ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు.

శ్రీవిష్ణు,శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమం

శామీర్పేట, మార్చి 15, ప్రభాతవార్త

-శివాలయం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమం,పాల్గొన్న భక్తుల దృశ్యం

ఉద్దెమర్రిలోని శ్రీ విష్ణు-శివాలయం (అక్కన్న,మాదన్నల ఆలయం) వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం జరిగింది. మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు,శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాత నాగర్కర్నూల్ జిల్లా తుర్కపల్లి గ్రామానికి చెందిన కారింగ్ శ్రీనివాస్గౌడ్ వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీభవాని రామలింగేశ్వరస్వామి (శ్రీవిష్ణు,శివాలయంలో) ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం (నాలుగవసారి)ను ఏర్పాటు చేశారు. ఐదు వారాల పాటు అన్నదానం చేస్తామని మొక్కుకుని వారు ఈ శనివారం వరకు నాలుగు సార్లు అన్నదానంను ఆలయం వద్ద భక్తులకు ఏర్పాటు చేశారని వారిని ఆలయ కమిటీ చైర్మన్ ఆడెపు ఉమామహేశ్వరి, ధర్మకర్తలు బూడిద రవీందర్గౌడ్, సామల రాజిరెడ్డి, బురిగల్ల రమేశ్లు వారిని అభినందించారు. ఈ ఆలయంలో శ్రీస్వామి వార్లను దర్శించుకుని భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

వ్యాక్సిన్ క్యారియర్ బ్యాగ్స్ మోపించటం అన్యాయం

సిఐటియు కోశాధికారి కె.ఉన్నికృష్ణ

శామీర్పేట,మార్చి15,ప్రభాతవార్త: ఆశవర్కర్లతో వ్యాక్సిన్ క్యారియర్ బ్యాగ్లను మోపించటం అన్యాయమని, ఎన్నో సార్లు ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలిపినా ఈ పద్ధతిని కొనసాగిస్తున్నారని,అధికారులతీరునుమార్చుకోవాలని, ఆ విదానాన్ని మానాలని మేడ్చల్ జిల్లా సిఐటియు కోశాధికారి కె. ఉన్నికృష్ణ స్పష్టం చేశారు. శనివారం ఈ విషయంపై మేడ్చల్ జిల్లా సిఐటియు కోశాధికారి కె.ఉన్నికృష్ణ మాట్లాడుతూ సంబంధిత అధికారులు బెదిరిస్తూ ఆశవర్కర్లతో వ్యాక్సిన్ కేర్ బ్యాగ్స్ను మోపించటం సరికాదని అన్నారు. మూడుచింతలపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న ఆశవర్కర్లను వ్యాక్సిన్ తరలింపు కోసం వాడుకోవాలని అధికారులు చూడటం దారుణమన్నారు.ఉన్నత అధికారులుకూడ వారిపైచర్యలు తీసుకోకపోవటం దారుణమన్నారు. అన్ని కార్యక్రమాల్లో ఆశవర్కర్లను వాడుకోవాలని అధికారులే చెప్పటం అత్యంత శోచనీయమని ఆయన అన్నారు. ఏం పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. ఇకనైనా అధికారులు ఆశాలపైన వేధింపులు, బెదిరింపులు అరికట్టాలని ఆశవర్కర్లకు ఆశల పనిమాత్రమే చెప్పాలని, వేరే ఇతర పనులు చేయిస్తే మాత్రం సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు తీవ్రంగ చేపడుతామని కె.ఉన్నికృష్ణ హెచ్చరించారు.

ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టాలి

ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరసింహ్మ మాదంగ

షాద్నగర్, ప్రభాతవార్త, మార్చి 15 : ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఆగస్టు 1న తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ అమలు చేసి మాదిగలకు న్యాయం చేస్తామని, అవసరమైతే ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చి ఇదివరకు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో వర్గీకరణ అమలు చేస్తామని మాదిగలను నమ్మించి, ఇప్పుడు మాట మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నాడని, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ్మ మాదిగ అన్నారు. షాద్నగర్ పట్టణంలోని ఎంపీడీపీ కార్యాలయం ఎదుట చేపట్టిన 6వ రోజు రిలే నిరాహార దీక్షలకు నరసింహ్మ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు చేస్తున్న 30 ఏళ్ల పోరాటం సుప్రీంకోర్టు తీర్పుతో విజయం సాధించిందని, ఈ విజయం మాదిగలదని, మాదిగ అమరవీరులదని, నాయకత్వం వహించిన మందకృష్ణ మాదిగకు మాత్రమే ఈ విజయం వర్తిస్తుందని, ఇందులో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్లే మాదిగ జాతి ఇన్ని సంవత్సరాలు మోసపోయిందని, మాదిగలంతా మరిచిపోలేదన్నారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ మీద చాలా కమిషన్లు వేసిందే కాంగ్రెస్ పార్టీ అని, ఆ కమిషన్లలో వర్గీకరణ అమలు చేయాలని నివేదిక ఉన్నా కూడా అమలు చేయకుండా మాదిగలను మోసం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. కాంగ్రెస్లో మల్లికార్జున ఖర్గే



రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మొదలుకొని రేవంత్ రెడ్డి వరకు అయిష్టంగానే వర్గీకరణ చేయడానికి సిద్ధమయ్యారని, వారికి వర్గీకరణ చేయడం ఇష్టం లేదు కాబట్టే మాదిగలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లలో వాటా ఇవ్వకుండా 2శాతం వాటా తగ్గించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి మాదిగ, మధు మాదిగ, నితిన్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, నాగేష్మాదిగ, శివకుమార్ మాదిగ, వినోద్కుమార్ మాదిగ, జశ్వంత్ మాదిగ, చింటు మాదిగ, జగదీష్ మాదిగ, అఖిల మాదిగ, వేణు ప్రసాద్ మాదిగ, ప్రేమ్ కుమార్ మాదిగ, శరత్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

తన్వి, రేవతిలను తక్షణమే విడుదల చేయాలి

షాద్నగర్, ప్రభాతవార్త,మార్చి15 : రైతుబంధు రావడం లేదని రైతులు ఆగ్రహించిన తీరును ప్రజలకు చూపించిన మహిళా జర్నలిస్టులు తన్వి యాదవ్, రేవతిలను తక్షణమే విడుదల చేయాలని బీఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఉదయం చంచల్గూడ జైలులో ఉన్న జర్నలిస్టులు తన్వి యాదవ్, రేవతిలతో ములాఖత్ అయిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలిపే బాధ్యత ఉంటుందని, ఇందులో భాగంగానే ఓ రైతు రైతు బంధు రాకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన తీరును తమ యూట్యూబ్ ఛానెల్లో ప్రసారం చేస్తే వారికపై అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేయడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులపై తప్పుడు కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ వేధింపులను ఎదుర్కొంటున్న జర్నలిస్టులకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు పులిజాల నవీన్, గుడ్డు యాదవ్, దుమ్మని నవీన్, రాజశేఖర్, శ్రీను, పరశురాం ఉన్నారు.

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ను ఆశీర్వదించిన వేద పాఠశాల పండితులు

షాద్నగర్, ప్రభాతవార్త, మార్చి 15:షాద్నగర్ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జన్మదినం సందర్భంగా వేద పాఠశాల పండితులు, విద్యార్థులు మంత్రోచ్చరణలతోఆశీర్వాదాలు అందజేశారు. నిండు నూరేళ్లుబ్రతకమని వేదం ఆశీర్వదిస్తోంది.. వేద మంత్రానికి ఉన్న శక్తి గొప్పది కాబట్టి వేదజ్ఞులైనపెద్దలకు నమస్కరించి వారిచే ఈ ఆశీర్వచనం పొందారు. ఈ కార్యక్రమంలో వేద పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు అగ్గనూరు బస్వం, చేగూరు సతీష్, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలుచోట్ల అన్నదానాలు

షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జన్మదినం సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలుపెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆకలిగా ఉన్న అభాగ్యులకుపట్టెడన్నం పెట్టాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభిమానులు, పార్టీశ్రేణులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. లింగారెడ్డిగూడ గ్రామ పరిధిలోని ఎఫ్సీఎన్ ఫౌండేషన్, నవోదయ వృద్ధాశ్రమం, స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

అపూర్వ విజయాన్ని సాధించిన సెరినిటీ పాఠశాల

కీసర,మార్చి15,ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాలలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అహ్మద్గూడ గ్రామానికి చెందిన పన్నీరు శివాని అత్యుత్తమంగా 425వ ర్యాంకును సాధించింది.సాదారణ కుటుంబంలో పుట్టి అసాదారణ విజయాన్ని కైవసం చేసుకున్న శివాని కృషి,పట్టుదల ఆదర్శనీయమని పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి అన్నారు.గ్రూప్ 1లో అత్యుత్తమ విజయం సాధించిన శివాని మా పాఠశాల విద్యార్థి కావడం చాలా గర్వంగా ఉందని పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత తెలిపార